# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## మినీ స్టేడియం పనుల పరిశీలన



మినీ స్టేడియంను పరిశీలిస్తున్న అధికారులు

**మక్తల్ టౌన్, మే7 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలోని గ్రౌండ్ ఆవరణలో మంత్రి డా.వాకిటి శ్రీహరి చొరవతో రూ.20 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేయనున్న మినీ స్టేడియం పనులను గురువారం ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి, డిఈ ఉపేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో రూ.20 కోట్లతో పూర్తి అధునాతన స్థాయిలో అథ్లెటిక్స్, కబడ్డీ ట్రాక్, షటిల్, వాకింగ్ ట్రాక్,వాలీబాల్ ఇతర అన్ని విభాగాలను ఏర్పాటు చేస్తూ అత్యంత భారీ స్థాయిలో మినిస్ట్రీయం ఏర్పాటుకు మంత్రి డా.వాకిటి శ్రీహరితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారనితెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ వల్లం పల్లి లక్ష్మణ్,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికుమార్,ఏఈఅశోక్, ఆనంపల్లిరాము, వల్లంపల్లి మధు, గురురాజ్,ప్రవీణ్ కుమార్,వినయ్, శ్రీహరి, పాండు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలమైన బీటీ రోడ్డు

- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



ముందరితాండ నుండి దొడుకుంటపల్లికి వెళ్లే శిథిలమైన రోడ్డు

**పెద్దమందడి, మే7 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలంలోని ముందరి తండా నుండి చిన్నమందడి దొడుకుంటపల్లికి వెళ్లే రోడ్డు గత సంవత్స రం వర్షాలకు బీటీ రోడ్డు సిద్ధమైన మరమ్మత్తులకు నోచుకోలేదు దీనివల్ల రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.అధికారులు చూసిచూడనట్లు ప్రవర్తిస్తున్నారు. రోడ్డు వెంటవెళ్లాలంటే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి వెంట వెళ్లేవాహనాదారులు ఎదురుగా వస్తున్న వాహనదారులు ప్రమా దాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా శిథిలమైన బిటీరోడ్డు మరమ్మత్తులను చేపట్టాలని గ్రామస్తులు ఆరోపించారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి



హెల్మెట్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 7 ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సిఐ రఘువీర్ రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని కోట్ర జంక్షన్ వద్ద వాహన దారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, జంక్షన్ల వద్ద అతి వేగంగా వాహనాలను నడప రాదని, ఓవర్ టెక్ చేయకూడదన్నారు. అతివేగం అమూల్యమైన ప్రాణాలను తీసుకెళ్తుందని ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు జన గణన వాక్..

- ఉదయం 6 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు..
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, మే7, ప్రభాతవార్త:** జన గణన 2027లో భాగంగా ప్రజలకు అవగాహన కలిగించేందుకు శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు వాక్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూగుప్తా తెలిపారు.ఈ వాక్‌లో విద్యార్థులు, యువత, ప్రజలుఅధికారులు,ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జనగణన 2027లో భాగంగా మొదటి దశలో స్వీయ గణన ఏప్రిల్ 26 నుండి మే10 వరకు స్వీయ గణకుకు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. స్వీయ గణనలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తర్వాత ఎన్యూమరేటర్ ఇంటింటికి వెళ్లి మే 11నుండి జూన్ 9వరకు ఇండ్ల జాబితా,ఇండ్ల గణన నిర్వ హించనున్నట్లు తెలిపారు. జనగణన 2027పై అవగాహన కలిగించి ప్రతి ఒక్కరూ పాల్గొని వివరాలు నమోదు చేసుకునేలా చార్జి అధికారు లు మున్సిపల్ కమిషన్‌లు, తహశీల్దార్‌లు గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా,చెత్త సేకరణ రిక్షాల ద్వారా పాటలు ప్లే చేసి అవగాహన కలిగించాలని కలెక్టర్ కోరారు.

## పంచాయతీరాజ్ ట్రిబునల్ చైర్మన్ సూదిని రాంరెడ్డికి ఘన సన్మానం



**కల్వకుర్తి, మే 7 ప్రభాతవార్త: తెలంగాణ** గ్రామ పంచాయతి ట్రిబునల్ కమిటీ చైర్మన్‌గా సూదిని రాంరెడ్డిని నియమితుల య్యారు. హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, తాండ్ర సాయి రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కల్వకుర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## పిఎసిఎస్ చైర్మన్‌గా భాస్కరరావు

**వెల్దండ,మే 7 ప్రభాతవార్త**రాష్ట్రంలో సింగిల్ విండో పాలకవర్గం గత సంవత్సరం డిసెంబర్‌నెలలో పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్‌పాలనలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత పాలక వర్గం కోర్టుకు వెళ్లడంతో ఇంతకుముందు ఉన్న పాలకవర్గన్ని పునరుద్ధరించాలనికోర్టు ఆదేశాలు ఇవ్వడంతో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సింగల్‌విండో కార్యాలయంలో చైర్మన్ జూపల్లి భాస్కరరావుతో పాటు పాలకవర్గం మొత్తం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ భాస్కరరావు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ మరింత మెరుగైన సేవలు అందిస్తామ న్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు మట్ట వెంకటయ్య గౌడ్, నాగు లు నాయక్, శేఖర్ ముదిరాజ్, రాఘవేందర్‌రెడ్డి, గండయ్య, నరేష్, వసంతతో పాటు సింగిల్ విండో కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, వెంకట్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోండి

**మండల విద్యాధికారి బషీర్ అహ్మద్**

**లింగాల, మే 7 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలల విద్యార్థులు ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ లింగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధార్ నవీకరణ (అప్డేట్) కోసం ఆధార్ సెంటర్ పెట్టడం జరిగిం దని వెల్లడించారు. ఆధార్ కార్డు యందు ఏవైనా పొరపాట్లు దొర్లి ఏర్పడ్డ సమస్యలను సరి చేసుకోవచ్చని, మార్పులు చేర్పులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. పుట్టిన తేదీ కానీ,ఇంటిపేరు కానీ, ఫోటో,ఫింగర్ ప్రింట్,ఫోన్ నెంబర్,అడ్రస్ ఇలా ఏమైనా సమస్యలు ఉంటే ఆధార్ కార్డు ను అప్డేట్ చేసుకోవచ్చని సూచించారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి ఒక్క విద్యార్థికి అప్పర్ కార్డ్ వస్తుందని తెలి పారు.ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయడం జరుగుతుందని ఆధార్ కార్డు తప్పనిసరి కాబట్టి ఏవైనా సవర ణలు ఉంటే సరి చేసుకోవాలని కోరారు.ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని విద్యార్థులకు తెలియజేయాలని కోరారు.ఆధార్ అప్డేట్ సెంటర్ ను సద్వినియోగ పరుచుకుంటూ ప్రతి ఒక్క విద్యార్థి ఆధార్ కార్డును నవీకరణ(అప్డేట్) చేసుకోవాలని ఆయన కోరారు.

## వరి ధాన్యం సేకరణ సకాలంలో పూర్తి చేయాలి

**మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి**

**పెబ్బేరు, మే 7 ప్రభాతవార్త :** వరి ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో పూర్తి చేయాలని మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని బునియాదిపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి ఆదేశానుసారం కొనుగోళ్లను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి, సర్పంచ్ విజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రంజిత్ కుమార్, యుగంధర్‌రెడ్డి, వెంకటేష్, మల్లేష్ యాదవ్, వెంకటయ్య, పిఏసిఎస్ సిబ్బంది గాంధీ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌పై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**సర్పంచుల సంఘం అధ్యక్షుడు భగవంతు రెడ్డి**

**గండీడ్ మే 7, ప్రభాతవార్త;** సర్పంచ్ పై దాడి చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోని వెంటనే అరెస్టు చేయాలని సర్పంచు ల సంఘం అధ్యక్షులు భగవంతు రెడ్డి అన్నారు. గండీడ్ మండల కేంద్రంలో రైతు వేదికలో గురువారం మండల ఆయా గ్రామాల సర్పంచులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్ దాడిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ..చెన్నాయిపల్లితాండ గ్రామ సర్పంచ్ దశరథ్ నాయక్‌పై బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనుల గురించి ఎంపీడీవోకు వివరి స్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అతనిపై దాడి చేయడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు.గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్ అని అటువంటి వారిపైన దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు పోయే ఏకైక వ్యక్తి గ్రామ సర్పంచ్ అటువంటి వారిపై దాడి చేయడం చాలా విడ్డూరమని అన్నారు.ఇలా దాడి చేయడం వల్ల సర్పంచులకు రక్షణ లేకుండా పోతుందని దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని వివిధ




రైతు వేదికలో మాట్లాడుతున్న సర్పంచులు

గ్రామాల సర్పంచులు ప్రజలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కప్లాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి, పెద్ద వార్వాల్ సర్పంచ్ జంగం వీరన్న, కొమిరెడ్డిపల్లి సర్పంచ్ దొంగల సుజాత, మన్సూర్ పల్లి తాండ సర్పంచ్ లక్ష్మీ బాయ్, జిన్నారం తండా సర్పంచ్ కిషన్ నాయక్, గోవిందు పల్లి తాండ సర్పంచ్ టీ.కె నాయక్, గిరి మోని వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల చెన్నయ్య, వార్డ్ మెంబర్స్ పీకే నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారత జనగణన 2027 అవగాహన ర్యాలీ

**వడ్డేపల్లి, మే7 ప్రభాతవార్త :** దేశ ప్రగతికి పునాది ఖచ్చితమైన జనాభా లెక్కలు అనే నినాదంతో ఇంచార్జ్ కమిషనర్ ఆర్.రాజశేఖర్ ఆధ్వర్యంలో వడ్డేపల్లిమున్సిపాలిటీ కేంద్రంలోని భారీ అవ గాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.భారత జనగణన 2027 ప్రక్రియలో భాగంగా మొదటి దశ అయిన ఇండ్ల జాబితా నమో దు, సెల్ఫ్ ఎన్యుమరేషన్‌పై ప్రజలకు చైతన్యం కల్పించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ ఆర్. రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు మౌలిక సదుపాయాలు ప్రజలందరికీ అందాలంటే ప్రతి ఒక్కరూ జనగ ణనలో భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు.వడ్డేపల్లి తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డుల్లో నమోదయ్యే ప్రతి వివర మూ రేపటి ప్రణాళికలకు దిక్సూచి ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా అధికారు లకు సహకరించి ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలన్నారు. 9వవార్డు కౌన్సిలర్ పి. సూరి మాట్లాడుతూ మే 11 నుండి జూన్ 5 వరకు అధికారులు ప్రతి ఇంటికి వస్తారు ఈ లోపు ఆసక్తి గల వారు ఆన్‌లైన్ ద్వారా వివరా లునమోదు చేసుకోవచ్చు. ఎ.కుర్మయ్య టిపిఓ వడ్డేపల్లి పట్టణ కేంద్రాన్ని అభివృద్ధి పథంలో ముందుంచేందుకు ఈ గణన ఎంతో కీలకం సెల్ఫ్ ఎన్యుమరేషన్ గడువు ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు మే 11 నుండి జూన్ 5 వరకు ప్రతి పౌరుడు తన బాధ్యతగా ఈ ప్రక్రియలో పాల్గొని వడ్డేపల్లినిఆదర్శంగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి ఎంఈఓ



నరసింహులు, తహసిల్దార్ శివకుమార్, ఎంపీడీవో రామకృష్ణ, 9వార్డు కౌన్సిలర్ వడ్డే పల్లి సూరి, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు ,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, మండల మహిళా సమైక్య సీసీలు, రెవెన్యూ అధికారులు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

**ఎర్రవల్లి మే 7, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండల కేంద్రంలో గురువారం జనగణన 2027 స్వీయ నమోదుపై అవగాహన కార్యక్రమం జరిగింది. తహసీల్దార్ నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయం నుండి ఎర్రవల్లి చౌరస్తా ప్రధాన కూడలి వరకు అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసీల్దార్ నరేష్ మాట్లాడుతూ ప్రజలు 10/05/2026 వరకు జనగణన స్వీయ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. స్వీయ నమోదు విధానం,ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఎర్రవల్లి ఎంపీడీవో, మండలం లోని వివిధ గ్రామాల పంచాయతీ కార్య దర్శులు, బెటాలియన్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## విపత్తులను ఎదుర్కోవడానికి యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

- కేంద్ర విపత్తు నిర్వహణ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్
- కేంద్ర రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



రాష్ట్రంలో అకస్మాత్తుగా భారీ వర్షాలతో వరదలు రావడం, పరిశ్రమల్లో భారీ అగ్ని ప్రమాదాలు జరగటం, అడవుల్లో మంటలు చెలరేగడం, రోడ్డు, రైలు ప్రమాదాలు జరిగినప్పుడు జిల్లా యంత్రాంగం ఏ విధంగా వ్యవహరించాలి, ప్రాణ నష్టం జరుగకుండా, క్షతగాత్రులను ఏ విధంగా రక్షించాలి అందుకు కమ్యూనికేషన్ వ్యవస్థ ఏవిధంగా ఉండాలి అనేది సంబంధిత శాఖల అధికారులు తమ బాధ్యతల పై టేబుల్ ఎక్సర్సైజ్ చేయాలని సూచించారు.

-వివరాలు 2లో..

## జర్నలిస్టులపై కేసులు సరికాదు

- త్వరలోనే జర్నలిస్ట్‌ల ఇండ్ల స్థలాల ప్రక్రియ ప్రారంభిస్తాం
- టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ

**మహబూబ్‌నగర్, మే7, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ప్రతినిధులపై రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా పోలీసులు అక్రమంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ డిమాండ్ చేశారు. గురువారం మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం సోషల్ మీడియా పోస్టులను సాకుగా చూపి జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. రాజకీయ నాయకులు,జర్నలిస్టుల మధ్య ఉండాల్సిన ఆరోగ్యకరమైన సంబం ధాలను ఇలాంటి కేసులు దెబ్బతీస్తాయని, జర్నలిస్టుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసులను వచ్చే నాలుగు రోజుల్లోగా ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం ఉపసంహరించు కోవాల ని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని విరాహత్ అలీ అల్టిమేటం జారీ చేశారు. ఈ అంశాన్ని రాష్ట్ర డీజీపీ, ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామన్నారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు ఈ అక్రమ కేసుల వ్యవహారంపట్ల స్పందించాలని లేనిపక్షంలో ప్రజాప్రతినిధుల ఇన్వాల్వ్ మెంట్ ఉంది అని భావించాల్సి వస్తుందని అన్నారు. జిల్లా ఎస్పీ తక్షణమే




మాట్లాడుతున్న టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ

స్పందించి అక్రమ కేసులను రద్దు చేయాలని, లేకపోతే యూనియన్ ఆధ్వ ర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించే ప్రక్రియ యుద్ధప్రాతిపదికన కొనసాగుతోందని,జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ఇప్పటికే మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించామని ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో జర్నలిస్టులపైదాడులు, వేధింపులు జరిగితే యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, కల్యూరి రాములు,హైమద్ పాష జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కాటం నాగరాజు గౌడ్,సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- మహబూబ్‌నగర్ వన్ టౌన్ సిఐ అప్పయ్య
- బక్రీద్ పండుగ సందర్భంగా

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక సమావేశం నిర్వహణ**

**మహబూబ్‌నగర్, మే7, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు గురువారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, చట్టబద్ధమైన విధానాల అమలు, సామరస్య వాతా వరణం కొనసాగింపు లక్ష్యంగా ప్రత్యేక సమన్వయ సమావేశం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య నిర్వహించారు. ఈ సమావేశంలో మాంసం వ్యాపారుల తో, మత పెద్దలు పాల్గొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా చట్టాలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతులు,నిబంధనల ప్రకారం మాత్రమే జంతువుల కొనుగోలు, రవాణా, వధ ప్రక్రియలు నిర్వహించాలని ఇన్స్పెక్టర్ సూచించారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆవులు,దూడలు లేదా నిషేధి త జంతువులనుఅక్రమంగా రవాణా చేయడం, వధించడం వంటి చర్యలు పూర్తిగా చట్టవిరుద్ధమని,అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే జంతువుల రవాణా సమయంలో సంబంధిత ధృవపత్రాలు, అనుమతులు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.పండుగ సమయంలో ఎటువంటి అపోహలు,




శాంతి భద్రతల పరిరక్షణపై సమావేశంలో మాట్లాడుతున్న వన్ టౌన్ సిఐ అప్పయ్య

ఉద్రిక్తతలు,మత విద్వేషాలకు తావు లేకుండా పరస్పర గౌరవంతో వ్యవహరిం చాలని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు, మార్ఫిం గ్ ఫోటోలు షేర్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. బక్రీద్ పండుగను సామరస్య పూర్వకంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు, సిబ్బంది వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయండి

**మండల బిజెపి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి**

**కోయిలకొండ మే 7, ప్రభాతవార్త:** ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బహిరంగ సభను ఉద్దేశించి భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తారన్నారు. కోయిలకొండ మండలం నుంచి అత్యధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు కదలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశం అభివృద్ధి కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకోవడం జరుగు



తుందన్నారు. బిజెపి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మండ లం నుంచి పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు బయలుదేరి రావాలన్నారు. కార్యక్ర మంలో రాములు గౌడ్, రమేష్, వేణు, శేఖర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, నరేష్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి ట్రాలీ ఆటో బోల్తా

- మైనర్ బాలుడు మృతి
- మరో మైనర్ బాలుడికి తీవ్ర గాయాలు



బోల్తా పడిన ట్రాలీ



మృతి చెందిన మైనర్ బాలుడు కార్తీక్

**అచ్చంపేట,మే,7 ప్రభాతవార్త:** బల్మూరు మండలంలోని నర్సా యపల్లి గ్రామ స్టేజీ సమిపంలో గురువారం ఉదయం ట్రాలీ ఆటో బోల్తా పడి ఒక మైనర్ బాలుడు మృతి చెందగా మరో మైనర్ బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బల్మూరు గ్రామానికి చెందిన గడేల పార్వ తమ్మ ఈశ్వరయ్యల కుమారుడు కార్తీక్ (14) అనే బాలుడు ఇదే గ్రామానికి చెందిన మందుల బేబి శివ గణేష్‌ల కుమారుడు ధనూష్ 16 అనే మైనర్ బాలుడు ఇద్దరు కలిసి బల్మూరు గ్రామానికి చెందిన యండి గౌస్ అనే వ్యక్తికి సంబందించిన టెంటౌస్ సామాన్లను లింగాల మండలం జీనుగుపల్లి గ్రామంలో ఓ శుభ కార్యానికి టెంట్లు వేయ్యా డానికి గౌస్ తన ట్రాలీ ఆటో నెంబర్ ఎపి24వై 2656 లో సామాన్లు వేసి కార్తీక్‌ను ధీనేష్‌లను ఆటో ఇచ్చి గురువారం ఉదయం పంపిం చాడు. జినుగుపల్లిలో ఇద్దరు టెంటులు వేసి తిరిగి వస్తున్న క్రమంలో డ్రైవింగ్ చేస్తున్నా ధనుష్ అనే బాలుడు నర్సాయాపల్లి గ్రామ స్టేజీ సమిపంలో అదుపు తప్పి బోల్తా కొట్టించాడు. ట్రాలీ వెనుక భాగంలో ఉన్నా కార్తీక్ అనే బాలుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు చుటూ గమనించినవారు తెలిపారు.విషయం తెలుసుకున్న బల్మూరు పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకుని ఎస్సై రాజేందర్ కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చం పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పోక్సోకేసులో 20 ఏండ్లు జైలుశిక్ష

- దర్యాప్తు చేసిన పోలీసు అధికారులను అభినందించిన మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి



**మహబూబ్‌నగర్ క్రైమ్, మే 7, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ స్పెషల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి తమన్ రాజరాజేశ్వరి గురు వారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2020 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడైన కుర్రావత్ రమేష్ (25), మిడ్జిల్ మండలానికి చెందిన వ్యక్తిపై నేరం రుజువుకావడంతో 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.2020 నవంబర్ 22వ తేదీన బాధిత బాలికపై నింది తుడు అఘాయిత్యానికి పాల్పడిన ఘటనపై మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. అప్పటి ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేయగా, అప్పటి జడ్చర్ల రూరల్ సీఐ శివకుమార్ దర్యాప్తు నిర్వహించి నిందితుడిపై చార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.జాన్ కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టి బలమైనవాదనలు వినిపించారు.మిడ్జిల్ ఎస్‌హెచ్‌ఓ పర్య వేక్షణలో సీడీఓలు రమేష్,శంకర్,అలాగే కోర్టు లైజనింగ్ ఏఎస్ఐ బాల కృష్ణసాక్షులను క్రమపద్ధతిలో కోర్టులోప్రవేశపెట్టి కేసు విచారణ సాఫీగా జరిగేలా కృషిచేయడంతో కోర్టు నిందితుడికి శిక్షవిధించింది. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేందుకు సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికా రులు, ప్రజా అభియోజకులను జిల్లా ఎస్పీ డి.జానకి అభినందించారు.

## జులకల్ గ్రామంలో విద్యుత్ వారోత్సవాలు

**పాల్గొన్న విద్యుత్ శాఖ వ్యవసాయ శాఖ అధికారులు**



విద్యుత్ వారోత్సవాలలో భాగంగా మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

**వడ్డేపల్లి,మే 7 ప్రభాతవార్త :** వడ్డేపల్లి మండలం జూలకల్ గ్రామంలో రైతు వేదికలో 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో రైతు వారోత్సవాలు 4వ రోజు పీఎం కుసుమ పథకం (సోలార్ పవర్ జనరేషన్) గురించి విద్యుత్ శాఖ వారు చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి టి.రాధ మండల ఏఈ నాగరాజు లైన్ మెన్ రాజు కె.వి.సత్యనారాయణ వ్యవసాయ విస్తరణ అధికారులు జి. రవీందర్ రెడ్డి, కె. విమల హెచ్‌ఆర్‌ఓ గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది. విద్యుత్ శాఖవారు పీఎం కుసుమ పథకం ద్వారా సోలార్ పంపు సెట్లు, బంజరు భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, 60% వరకు సబ్సిడీ వివరాల ను రైతులకు వివరించారు.

## ధాన్యం కొనుగోళ్లలో సమస్యలను తొలగిస్తాం



కొనుగోలు కేంద్రాల వద్ద వివరాలు అడిగి తెలుసుకుంటున్న తహసిల్దార్ ఎల్లన్న

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మండలంలో ఆయా గ్రామాలలో ఐకెపి, సింగల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం తుకాలలో సమస్యలు, గన్ని బ్యాగుల కొరతతో కొనుగోలు కేంద్రాల వద్ద నిదానంగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. రైస్ మిల్లర్ల వద్ద వరి ధాన్యంతో వచ్చిన ట్రాక్టర్లు బారులు తీరాయి. గురువారం తహసిల్దార్ ఎల్లన్న, చిన్న చింతకుంట, వడ్డేమాన్, లాల్‌కోట తదితర గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. వడ్డేమాన్ కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగుల కొరత ఉండడంతో అక్కడ ఐదువేల గన్ని బ్యాగులను రప్పించారు. లారీల కొరత రాకుండా సింగిల్ విండో, ఐకెపి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆయన ఆదేశించారు. తహసిల్దార్ వెంట ఆర్ఐలు తిరుపతయ్య, అమీర్ ఉన్నారు.

## గ్రామాభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తా



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్

**చిన్నచింతకుంట,ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తానని పర్దిపూర్ గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్ తెలిపారు. గురువారం గ్రామ సచివాలయంలో ఎంపీడీవో లక్ష్మి నరసింహులుతో కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు సహకరించాలని ఆయన కోరారు. ఉపాధి కూలీలకు లేబర్ మొబిలైజేషన్ వేగవంతం చేయాలని దీంతో పాటుగా ఈ కేవైసీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించి పూర్తి చేసేలా చూడాలన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య రాకుండా అవసరమైన చర్యలను తీసుకునేలా ఈ సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి కురుమన్న, సభ్యులు దాసరి వేణు, మారుతి బుచ్చప్ప, ఖాదర్, ఈడిగి మాధవులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కురువ రెడ్డప్ప తదితరులు ఉన్నారు.

## బిజెపి జనాగ్రహ సభను విజయవంతం చేయాలి



జనాగ్రహ సభ పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

**కృష్ణ,మే 7 ప్రభాతవార్త :** హైదరాబాదులోని సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఈనెల 10న ఏర్పాటు చేసిన జనాగ్రహ సభను విజయవంతం చేయాలని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ దీక్షిత్‌కుమార్,మండల బిజెపి అధ్యక్షులు నల్లే నర్సప్ప అధ్యక్షతన కృష్ణ మండల కేంద్రంలో ఛలో పరేడ్ గ్రౌండ్ వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తూ.. మండల పార్టీ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. జనాగ్రహ సభకు ముఖ్యఅతిథిగా వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో దాదాపు 7800 నుంచి 8000 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయను న్నారని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ లోనే దాదాపుగా రూ.300 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారని బిజెపి నాయకులు నల్లె నర్సప్ప పేర్కొన్నారు. ముఖ్యంగా కృష్ణ మండలం లోని గుడేబల్లూర్ నుండి మహబూబ్నగర్ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి పనుల ప్రారంభోత్సవం, కృష్ణ మీదుగా వెళ్లే వాడి నుండి గుంతకల్లు వరకు వెళ్లే నాలుగు రైల్వే లైన్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన అంకురార్పణ చేస్తారు. పార్టీ శ్రేణులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జనాగ్రహ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గార్లపాడు పిఎసిఎస్ చైర్మన్‌గా గురు శ్రీనివాస్ రెడ్డి



పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సొసైటీ అధ్యక్షులు గురు శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు

**కోయిలకొండ మే 7, ప్రభాతవార్త:** కోయిలకొండ మండలంలోని గార్లపాడు పిఎసిఎస్( సింగిల్విండో చైర్మన్‌గా) గురు శ్రీనివాస్ రెడ్డి గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గార్లపాడు ప్రాథమిక సహకార సంఘం నుంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. రైతులకు సకాలంలో రుణాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. గార్లపాడు సొసైటీని అభివృద్ధి పరచి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలబెడతామన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకొని రైతులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు చెన్నారెడ్డి, ఆశన్న గౌడ్, శ్రీపాదారావ్, గొల్ల వెంకటయ్య, గోపాల్ నాయక్, కృష్ణారెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



కొనుగోలు కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు

**వనపర్తి రూరల్, మే 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతంగాన్ని దగా చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. గురువారం వనపర్తి మార్కెట్ యార్డును సందర్శించి రైతులు తెచ్చిన వరి ధాన్యం, మొక్కజొన్న పరిశీలించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసి నెల రోజులు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని,తక్షణమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధాన్యం కొనకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో 408 కొనుగోలు కేంద్రాలు అవసరం ఉండగా కేవలం 287 మాత్రమే ఉన్నాయని, ధాన్యం పోసుకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వరి ధాన్యం తేమ 17శాతం ఉండాల్సి ఉండగా ఎక్కువగా ఎండిపోయి 9 శాతానికి వస్తుందని, తేమ పూర్తిగా తగ్గితే బియ్యం మొత్తం నూక అవుతుందని తెలిపారు. ధాన్యాన్ని మిల్లుల దగ్గర దించేటప్పుడు క్వింటాలుకు దాదాపు 5 కిలోలు తరుగు తీస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, వెంకట సాగర్, దేగ మహేశ్వర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శోభ కృష్ణ, ఉప సర్పంచ్ నాగన్న, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులను ఎదుర్కోవడానికి
# యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

### కేంద్ర రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు,అధికారులు

**వనపర్తి, మే 7, ప్రభాతవార్త:** భవిష్యత్తులో ఎలాంటి విపత్తులు వచ్చిన సమర్థవంతంగా ఎదుర్కోడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కేంద్ర విపత్తు నిర్వహణ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోడానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఎలా ఉంటుందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో అకస్మాత్తుగా భారీ వర్షాలతో వరదలు రావడం, పరిశ్రమల్లో భారీ అగ్ని ప్రమాదాలు జరగటం, అడవుల్లో మంటలు చెలరేగడం, రోడ్డు, రైలు ప్రమాదాలు జరిగినప్పుడు జిల్లా యంత్రాంగం ఏ విధంగా వ్యవహరించాలి, ప్రాణ నష్టం జరుగకుండా, క్షతగాత్రులను ఏ విధంగా రక్షించాలి అందుకు కమ్యూనికేషన్ వ్యవస్థ ఏవిధంగా ఉండాలి అనేది సంబంధిత శాఖల అధికారులు తమ బాధ్యతల పై టేబుల్ ఎక్సర్సైజ్ చేయాలని సూచించారు. మే 15 వరకు టేబుల్ ఎక్సర్సైజ్ నిర్వహించి మే, 18వ తేదీన మాక్ డ్రిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. సంబంధిత శాఖల అధికారులు తమ బాధ్యతలు ఏంటి వాటిని ఏవిధంగా నిర్వర్తించాలి అనే విషయాలను టేబుల్ వర్క్ ద్వారా నేర్చుకోవడమే కాకుండా ప్రాక్టికల్‌గా చేస్తేనే ప్రమాదాలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని 13 జిల్లాలను వరద ప్రమాద జిల్లాలుగాను, 5జిల్లాలను పరిశ్రమల ప్రమాద జిల్లాలుగాను, అటవీ ప్రాంతం అధికంగా ఉన్న జలాల్లో అగ్ని ప్రమాద జిల్లాలుగా గుర్తించినట్లు తెలిపారు. హైదరాబాద్ నుండి ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సెక్రెటరీ హరిచందన దాసరి, వనపర్తి జిల్లా నుండి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్.ఖీమ్యా నాయక్, జడ్పీ సిఈఓ యాదయ్య, సిపిఓ హరికృష్ణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి. ధర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు తరలివచ్చిన యువత



యువతకు ఇంటర్వ్యూ చేస్తున్న అధికారులు

**నవాబుపేట, మే 6 ప్రభాతవార్త :** కార్పొరేషన్ రుణాలకు అధిక సం ఖ్యలో దళిత యువకులు తరలివచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత ఎస్సి సామాజిక వర్గానికి రుణాలు మంజూరు చేసే క్రమంలో గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో గురువారం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. సంబంధిత అధికారులు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు జూనియర్ అసిస్టెంట్ సురేందర్, ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ బద్రు నాయక్, పలు బ్యాంకు శాఖల బ్రాంచ్ మేనేజర్ల సమక్షంలో ధృవపత్రాల పరిశీలన ఇంటర్వ్యూలు జరిగాయని మొత్తం అర్జీదారులు 121 మంది ఉండగా 90 శాతం అర్జీదారులు ధ్రువ పత్రాల పరిశీలనకు హాజరయ్యారని ఎంపీడీవో జయరాం నాయక్ ఈ సందర్భంగా తెలియజేశారు. పారదర్శకంగా రుణాలు అందించే దిశగా ఇంటర్వ్యూలు జరుపుతున్నామని అసలైన లబ్ధిదారులకే రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామని బ్యాంక్ మేనేజర్లు అధికారులు తెలిపారు. కాగా గత ఐదు ఆరు సంవత్సరాల నుండి దళిత యువతకు ఉపాధి పొందేందుకు కార్పొరేషన్ రుణాలను కల్పించే విషయంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నారని చెప్పొచ్చు. గతంలో అర్జీలు పెట్టుకున్న లబ్ధిదారులకు కూడా ఇంతవరకు సబ్సిడీ రుణాలు కూడా మంజూరు కాలేకపోవడం గమనార్హం. ఈసారైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్పొరేషన్ రుణాలు లభించాలని వారి జీవితాలకు బాసటగా నిలుస్తారని అర్జీదారులు ఆశతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంకు నవాబుపేట బ్రాంచ్ మేనేజర్ ప్రశాంత్, సమర సింహారెడ్డి, కొల్లూర్ ఫీల్డ్ ఆఫీసర్, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ వరప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి జూనియర్ అసిస్టెంట్ సురేందర్, ఎంపీఓ బద్రు నాయక్, ఎంపీడీవో జయరాం నాయక్, ఏపీఎం శ్రీహరిల తో పాటు మండల అధికారులు అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో జోరుగా ఉపాధి హామీ పథకం పనులు



ఉపాధి హామీ పథకంలో కూలీలు

**వడ్డేపల్లి, మే 7 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం వెంకట్రామ్‌నగర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు జోరుగా కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో అనేక మార్పులు తెస్తూ కొత్త చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం పేరు విబ్జి రామ్ జి నామకరణం చేస్తూ అనేక మార్పులు తెచ్చిందన్నారు. ఈ చట్టం కింద 2026, 2027 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర బడ్జెట్లో లక్ష కోట్ల రూపాయలను దేశవ్యాప్తంగా కేటాయించిందన్నారు. గతంలో ఈ పథకం కింద 100 రోజులు పనిదినాలు కాగా ఈ చట్టం ద్వారా 125 రోజులకు కూలి దినాలను పెంచారన్నారు. ఈ పథకం కింద దినసరి కూలీ గరిష్టంగా రూ. 307 పెంచారన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఈ పథకానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ చట్టం ద్వారా వనరుల ఉత్పాదకత పెంచడం తాగు,సాగునీటి వనరులను మెరుగుపరచడం రోడ్లు మొదలైన పనులను ఈ పథకం ద్వారా చేయించడం జరుగుతుంది. ఈ పథకంలో రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి అవకాశం ఉంటుందని నరేంద్ర కేంద్ర ప్రభుత్వం ఈకొత్తచట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చారు. ఈచట్టంలో ఈ విబ్జీ రాంజీ పథకానికి డిజిటలైజేషన్ అనుసంధానం చేయాలని ఈ చట్టంలో మార్పులు తీసుకురావడం జరిగింది. ఈ విధంగా దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత రైతులకు కూలీలకు ఈపథకం ఎంతగానో ఉపయోగపడుతుంది.

## వరి, పశువుల అక్రమ రవాణాను అరికట్టాలి ; డీఎస్పీ



కృష్ణ బోర్డర్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

**కృష్ణ,మే7 ప్రభాతవార్త :** అక్రమ వరి,పశువుల రవాణాను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి, నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేసి వేరే రాష్ట్రం నుండి అక్రమ వరి, పశువుల రవాణాను అరికట్టాలని డిఎస్‌పి నల్లపు లింగయ్య కృష్ణ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. రబి సీజన్‌లో వరి కొనుగోళ్ల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు అక్రమంగా ధాన్యంరాకుండా నిరోధించేందుకు, అలాగే బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు సరిహద్దులో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి చెక్పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా కర్ణాటక, నారాయణపేట జిల్లాలోని కృష్ణ బోర్డర్ చెక్‌పోస్టును డీఎస్పీ నల్లపులింగయ్య తనిఖీ చేశారు. విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను,సిబ్బందిని పరిశీలించి పలు సూచనలు చేశారు. డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాల పూర్తి వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే వీడియో రికార్డింగ్‌తో తనిఖీలు కొనసాగించాలని సూచనలు చేశారు. అదేవిధంగా సరిహద్దు మార్గాలన్నింటిపై నిరంతర నిఘా ఉంచి, గ్రామీణ మార్గాలు సహా అన్ని ప్రవేశ దారుల్లో తనిఖీలు కట్టుదిట్టం చేయాలని అప్రమత్తం చేశారు. అక్రమంగా వరి ధాన్యం రాకుండా, పశువుల అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తగినంత మంచినీరు తీసుకోవాలని, వేడి నుండి రక్షణ కోసం జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని డీఎస్పీ స్పష్టం చేశారు. డీఎస్పీ తో పాటు కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ ఉన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



రైతు వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**దేవరకద్ర, మే 7 ప్రభాతవార్త:** తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త శాస్త్రవేత్తలు డా.పి అర్చన, డా.కె.కళ్యాణి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పంట మార్పిడి చేయాలని మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలు అయిన సన్న రకాలైన ఆర్ఎన్ఆర్15048, హెచ్ఎంటి 1638 వంటి రకాలను వేసుకోవాలని అలాగే దొడ్డు గింజ రకాలైన ఎంటియు 1010, కేఎన్ఎమ్ 118 వంటి రకాలను వేసుకోవాలని చెప్పారు. ప్రతి పంటలో రైతులు పాటించాల్సిన మెలకువలు, పెట్టుబడి తగ్గించి అధిక దిగుబడి పొందే అంశాల గురించి చెప్పారు. సేంద్రియ వ్యవసాయం జీవన ఎరువుల వాడకం,చౌడు భూములు యాజమాన్య గురించి అలాగే రసాయన మందులు పిచికారి చేసుకొనుట, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పంటలలో చీడపీడల నివారణ ఎరువుల సమతుల్య వినియోగం వాతావరణాల వ్యవసాయ పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు. రైతుల అడిగిన పలు సందేహాలకు శాస్త్రీయ సమాధానాలు ఇచ్చి ఆధునిక సాగు విధానాలను వివరించారు. ఏవో శివకుమార్ మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే , దిగుబడులు పెరిగి ఆర్థికంగా లాభ పడతారని తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్ మాట్లాడుతూ భూసార పరీక్షలు ఖచ్చితంగా తీసుకోవాలని ,కాంప్లెక్స్ ఎరువులు ఎక్కువ వాడొద్దని, ఎరువుల వాడకాన్ని అవసరానికి మించి వాడొద్దని, ఇలాంటి అవగాహన సదస్సులు ఎక్కువ మొత్తంలో గ్రామంలో చేసి ప్రతి ఒక రైతు పంట మార్పిడి ఖచ్చితంగా పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ సేంద్రియ రైతులు, 70 మంది రైతులు పాల్గొన్నారు.

## జెకె ట్రస్ట్ ఆర్థికసాయం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దృశ్యం

**నవాబుపేట,మే 6 ప్రభాతవార్త :** జెకే ట్రస్ట్ పేద కుటుంబాలకు ఆపన్న హస్తంగా తన వంతు ఆర్థిక సహాయాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు సాగిస్తుంది. గురువారం నవాబుపేట గ్రామవాసి పులి స్వరూప మరణవార్త తెలుసుకున్న జెకే ట్రస్టు సభ్యులు స్వరూప కుటుంబాన్ని పరామర్శించి వారి దశదినకర్మ ఖర్చుల నిమిత్తం జెకే ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5000లు, 25 కేజీల బియ్యం బస్తాలు కుటుంబీకులకు అందించడం జరిగింది. కుటుంబ సభ్యులు జెకె ట్రస్ట్ అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకె ట్రస్ట్ మేనేజ్మెంట్ సుధాకర్ చారి, ట్రస్టు సభ్యులు పుట్టి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**వెల్దండ,మే 07 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని బొల్లంపల్లి, పోతేపల్లి 33 కెవి ఫీడర్ల పరిధిలో గల చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా శుక్రవారం ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లంపల్లి, భైరాపూర్, పెద్దాపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు ఉంటుందని, ఇట్టి విషయాన్ని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నంబావి, మే 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందడి చిదంబర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసం, నష్టపోకుండా ప్రభుత్వ కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యాన్ని తూకం వేయడం,రవాణాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమలాబాయి, గడ్డబస్వాపురం సర్పంచ్ మల్లకల్, జుర్రు రామ స్వామి, తూర్పింటి కురుమూర్తి, ఈదన్నయాదవ్, రాజా రెడ్డి, బిచ్చన్న, బాలకృష్ణ, గుండా లక్ష్మయ్య గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు రాధ, సుజాత, లక్ష్మీ ్మ, హమాలీ సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య ఇంటర్ సీబీఎస్‌లో దరఖాస్తుల ఆహ్వానం

**వెల్దండ, మే 07 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామ సమీపంలోని ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరంలో 11వ తరగతి కోసం అర్హులైన ఎస్టీ విద్యార్థినీ, విద్యార్థుల నుండి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుమన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో దరఖాస్తు ఫారంను తీసుకొని, 10వ తరగతి మెమో, బోనఫైడ్, కుల ధృవీకరణ, ఆదాయ పత్రం, ఆధార్ కార్డు, 3 ఫొటోలు ఇతర అర్హతలతో కూడిన ధ్రువీకరణ పత్రాలు జత చేసి ఈ నెల 14 సాయంత్రం 4గంటలలోగా దరఖాస్తులు అందించాలని, అలాగే మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ ఏకలవ్య మోడల్ గురుకుల కళాశాలలో ఈ నెల 15 శుక్రవారం ఉదయం 10గంటలకు కౌన్సెలింగ్ నిర్వహించబడుతుందన్నారు. ఏకలవ్య కల్వకుర్తి కళాశాలలో బైపీసీలో విద్యార్థిని, విద్యార్థులకు 12 సీట్లు సీఈసీలో విద్యార్థిని,విద్యార్థులకు 22 సీట్లు కలవని తెలిపారు. ఈ అవకాశాన్ని ఎస్టీ విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే వినియోగించుకోవాలని అన్నారు.

## నేడు పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సలు

**పెబ్బేరు,మే 7 ప్రభాతవార్త:** రైతు వారోత్సవాల్లో భాగంగా జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పెబ్బేరు మండలం పశువైద్యఅధికారి కార్యాలయంలో పశువులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండలపశువైద్యాధికారి డా. విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. గర్భకోశ వ్యాధి చికిత్సలు మేలు జాతిదూడలు ప్రదర్శన, పశుగ్రాస విత్తనాలపంపిణీ, వేసవికాలంలో పశువుల సంరక్షణ పద్ధతుల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## అయ్యప్ప స్వామి భజన బృందాన్ని సన్మానించిన గురుస్వామి రాజేష్ పాండే



**పెబ్బేరు,మే 7 ప్రభాతవార్త :** పెబ్బేరు అట్టర్ కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వామి భజన బృందాన్ని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజు దేశ్ పాండే గురు స్వామి ఘనంగా సన్మానించారు. జడ్చర్ల మండలంలోని పెద్దదిరాల గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో భజనలు పూజా కార్యక్రమాలు నెల రోజులుగా భక్తిశ్రద్ధలతో వైభవంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాజేష్ పాండే ఆధ్వర్యంలో పెబ్బేరు భజన బృందానికి మెమెంటోలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. భక్తి సేవకు గుర్తింపుగా వారిని సన్మానించినట్టు ఆయన తెలిపారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

## మంత్రి పొన్నంను కలిసిన బొమ్మ శ్రీరామ్

**హుస్నాబాద్ రూరల్, మే 7, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మున్నూరు కాపు కోఆపరేటివ్ కార్పొరేషన్ నూతన చైర్మన్ బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల ప్రభుత్వం మున్నూరు కాపు కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని నియమించిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మున్నూరు కాపు సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సమాజ హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు.

## కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలి : ఎపిఎం



మాట్లాడుతున్న ఎపిఎం శ్రీనివాస్

**నంగునూర్, మే 7, ప్రభాతవార్త :** ప్రతి గ్రామంలో కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని ఎపిఎం శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎంపిడివో కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో ఎంపిడివో మహబూబ్ అలీ అధ్యక్షతన కన్వర్జేన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ 14 నుంచి 18 సంవత్సరాల బాలికలను 10 మంది సభ్యులతో సంఘాలుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సంఘాల్లో చేరిన సభ్యులకు ఆరోగ్యంపైన పోషకాహార లోపంపైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్య, వృత్తి నైపుణ్యాలపైన శిక్షణ ఇవ్వడంతోపాటు సైబర్ నేరాలు, బాల్య వివాహాలు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు, సదుపాయాలు, ఆర్థిక సాధికారతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సమావేశంలో డాక్టర్ శివకుమార్, డాక్టర్ ఉదయ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ సంపత్, ఐసిడిసి రజిత, విద్యాశాఖ బాలమల్లు, సెర్ప్ సీసీలు, మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ తోట తిరుపతికి సన్మానం



ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, మే 7, ప్రభాతవార్త :** బెజ్జంకి డా॥బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు పొట్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన తోట తిరుపతిని పోలీసుస్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డా॥బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం నాయకులు లింగాల రాజ్‌కుమార్, బోనగిరి లక్ష్మన్, బోనగిరి లింగం, బోనగిరి మహేందర్, కొత్త రాజ్‌కుమార్, లింగాల శ్రీనివాస్, జంగిటి భీమయ్య, లింగాల వెంకటేష్, ఉప్పులేటీ బాబు, అంతగిరి ప్రవీణ్, జుట్టు బాబు, బోనగిరి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన



కార్యక్రమంలో ఏడీఈ వెంకటితో రైతులు

**చేర్యాల, మే 7, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పీఎం కెయూఎస్‌యూఎం పథకం, సోలార్ విద్యుత్ వినియోగంపై విద్యుత్ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. గురువారం చేర్యాలలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఏడీఈ వెంకటి రైతులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పీఎంకె యూఎస్‌యూఎం పథకం ద్వారా రైతులు 7.5 కిలోవాట్ల వరకు సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయం అందుతుందని, ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 7.5 కిలోవాట్ల సోలార్ యూనిట్‌ద్వారా 5హెచ్‌పీ మోటర్‌ను రోజుకు సుమారు 10 గంటల వరకు వినియోగించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్ డిస్కంలకు విక్రయించి నెలకు సుమారు రూ.2వేల వరకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయనున్న నేపథ్యంలో రైతులకు ముందస్తు అవగాహన కల్పిస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో టౌన్ ఏఈ కిరణ్, రూరల్ ఏఈ కనకయ్య పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ దుకాణా సముదాయాలు ప్రారంభం

**చేర్యాల, మే 7, ప్రభాతవార్త :** చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యాపారుల సౌకర్యార్థం 20 దుకాణ సముదాయాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మార్కెట్ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేతతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు మరింత మంచి వేదిక లభించనుందని, రైతులు తమ ఉత్పత్తులను సులభంగా మంచిధరలకు అమ్ముకోవడానికి వ్యాపారులు సౌకర్యవంతమైన వాణిజ్యం చేసుకోవడానికి ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముస్త్యాల అరుణ, వైస్ చైర్‌పర్సన్ ఉమా కౌన్సిలర్లు పోతుగంటి ప్రసాద్, వెలగల దుర్గయ్య కాంగ్రెస్, బిఆర్ఎస్ సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**పెట్టిన ముహూర్తానికే ప్రారంభించాలి.. కాంగ్రెస్ నేతల వాగ్వాదం**

వ్యవసాయ మార్కెట్ యార్డులోని దుకాణ సముదాయా ప్రారంభాన్ని పెట్టిన ముహూర్తానికి ప్రారంభించాలని కాంగ్రెస్ నాయకులు మార్కెట్ సెక్రటరీతో వాగ్వాదానికి దిగారు. దీంతో కొంత సేపు కాంగ్రెస్ నాయకుల సెక్రటరీ మధ్య వాగ్వాదం నెలకొంది.



దుకాణా సముదాయాల ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్

# మోదీ బహిరంగ సభకు భారీగా తరలిరండి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు శంకర్‌ముదిరాజ్



మాట్లాడుతున్న శంకర్

**హుస్నాబాద్ టౌన్, మే 7, ప్రభాతవార్త**

శిశుమందిర్ పాఠశాలలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు అధ్యక్షతన మోదీ బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్, మోదీ బహిరంగ సభ జిల్లా ప్రభారీ రంజిత్ మోహన్ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బైరి శంకర్‌ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రపంచ వేదికపై భారత్‌ను విశ్వగురువు స్థానంలో నిలపడానికి మోదీ కృషి చేస్తున్నారని, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పేదలు, రైతులు, యువత సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. ఈ నెల 10వ తేదీన రాష్ట్రానికి రూ.7 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వస్తున్న నేపథ్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈసభకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున జనసమీకరణ చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు భారీ సంఖ్యలో సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మోదీ బహిరంగ సభ టౌన్ ఇన్‌చార్జీ కోమటి రెడ్డి రాంగోపాల్‌రెడ్డి, సెన్సార్ బోర్డు సభ్యుడు లక్కిరెడ్డి తిరుమల, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు స్వరూప, పట్టణ ఉపాధ్యక్షుడు నాగార్జున్, వెంకటేష్, కార్యదర్శి అకోజు అరుణ్‌కుమార్, కోశాధికారి బుర్ర రాజు, మహిళా నాయకురాళ్లు శారద, మణెమ్మ, శక్తి కేంద్ర ఇన్‌చార్జీ నారోజు నరేష్, నాయకులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, అరుణ్‌రెడ్డి, రవి, సమ్మయ్య, వి.అనంతస్వామి, నర్సయ్య, శ్రీనివాస్ ఉన్నారు.



అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**సిద్దిపేట అర్బన్, మే 7, ప్రభాతవార్త :** అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు గురువారం కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ హైమవతికి కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, టియుడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి, కమిటీ సభ్యులు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి అరుణ్ కుమార్, కమిటీ సభ్యులు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు రాజిరెడ్డి మాట్లాడుతూ జీవో 252లో పొందుపరిచిన కొన్ని నిబంధనల వల్ల అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు రావడం లేదన్నారు. జీవోతో సీనియర్ జర్నలిస్టులకు నష్టం కలుగుతుందన్నారు. రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి చొరవ తీసుకొని జీవోను కొంత సరళతరం చేసి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు న్యాయం చేసేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల విన్నపాన్ని రాష్ట్ర సమాచార కమిషన్ దృష్టికి తీసుకువెళ్తామని రాష్ట్ర కమిషనర్‌కు లేఖ రాయాలని డిపిఆర్ఓ రవికుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో కమిటీసభ్యులు ఐత శ్రీనివాస్, ముంజ గిరి, సతీష్, వంశీధర్, మహిపాల్‌రెడ్డి, పంగ రాజు పాల్గొన్నారు.

## పట్టణ ఎస్ఐగా లవకుమార్ బాధ్యతల స్వీకరణ

**జహీరాబాద్, మే 7 ప్రభాతవార్త :** జహీరాబాద్ పట్టణ ఎస్సై కె.వినయ్ కుమార్ ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఉత్తర్వులు జారీచేశారు. ఆయన స్థానంలో నూతన పట్టణ ఎస్సైగా లవకుమార్ నియమితులయ్యారు. బదిలీపై వచ్చిన ఎస్సై లవకుమార్ బుధవారంరాత్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో పదవీబాధ్యతలు స్వీకరించారు. కాగా, బదిలీ అయిన ఎస్సై వినయ్‌కుమార్ ను సంగారెడ్డి వేకెన్సీ రిజర్వ్‌కు రిపోర్ట్‌చేయాలని అధికారులు ఆదేశించారు. ఎస్సై లవకుమార్ వట్టిపల్లి పోలీస్ స్టేషన్ నుండి జహీరాబాద్‌కు బదిలీపై వచ్చారు. గతంలో ఆయన ఝరాసంగం, హద్నూర్ ప్రాంతాల్లో ఎస్సైగా విధులు నిర్వహించారు.

## సిఐ, ఎస్ఐల అవినీతిపై విచారణ జరపాలి

### కాంగ్రెస్ నేత గౌరీరెడ్డి శ్రీధర్‌రెడ్డి

**కొండాపూర్ మే 7, ప్రభాతవార్త :** కేసుల పేరుతో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడుతున్న సీఐ సుమన్‌కుమార్, ఎస్ఐ సోమేశ్వరిలపై వెంటనే విచారణ జరిపించాలని కాంగ్రెస్ నేత, వైసీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం తొగర్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌ను సెటిల్‌మెంట్ల అడ్డాగా మార్చారని తీవ్ర ఆరోపణలు చేశారు. తొగర్‌పల్లి శివారులో నిర్మిస్తున్న కంపెనీ విషయంలో ప్రశ్నించగా తనపై పీడీ యాక్ట్ పెడతామని, 90 కేసులు బుక్ చేస్తామని బెదిరించారని చెప్పారు.స్టేషన్‌కు పిలిచి గంటల తరబడి కూర్చోబెట్టి అవమానించారని, స్థానిక ప్రజలకు పనులు ఇవ్వకుండా బయటి వారిని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. కొందరి కేసుల్లో భారీగా డబ్బులు తీసుకుని సెటిల్‌మెంట్‌లు చేశారని ఆరోపించారు.సీఐ, ఎస్ఐల అక్రమాలపై డీజీపీ, ఎస్పీ, ఏసీబీ అధికారులు దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గ్రామస్తులు మల్లేశం, పాపి రాజ్, పోచయ్య, వరుణ్ కుమార్, సంతోష్, కిరణ్, బాలు, రాములు, ఫరీద్, జాంగిర్, ఫకీర్, భవాని శంకర్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి



చుక్కా రాములు సన్మానిస్తున్న దృశ్యం

## కిర్బీ పరిశ్రమలో చారిత్రాత్మికమైన వేతన ఒప్పందం

### సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు

**పటాన్‌చెరు, మే 7, ప్రభాతవార్త:** పాశమైలారం పారిశ్రామికవాడలోని కిర్బీ పరిశ్రమలో సిఐటియు ఆధ్వర్యంలో చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం సాధించామని, ఈ పరిశ్రమలో 117 మంది క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేయించడం జరిగిందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు పేర్కొన్నారు. వేతన ఒప్పందం సందర్భంగా గురువారం జరిగిన పరిశ్రమ గేట్ మీటింగ్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాస్ సాలరీలోరూ.10,545, సిటీసిలో రూ.12,486 నెల వేతనంలో ఒక్కో కార్మికుడికి కిర్బి పరిశ్రమ చరిత్రలోనే పెంపుదల సాధించామన్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్ ఒక నెల గ్రాస్ శాలరీ పెంచమన్నారు. ఎద్యుకేషన్ అలవెన్స్, సర్వీస్ అవార్డ్స్, నైట్ షిఫ్ట్, సెకండ్ షిఫ్ట్ అలవెన్స్, హార్డ్ షిఫ్ట్ అలవెన్స్‌ను పెంచామని తెలిపారు. ఈ చారిత్రాత్మక వేతన ఒప్పందం సందర్భంగా పరిశ్రమ కార్మికులు చుక్క రాములను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అతిమేల మానిక్, గౌరవ అధ్యక్షులు కె.రాజయ్య, జనరల్ సెక్రటరీ వి.ఎస్ రాజు పాల్గొన్నారు.

## దరఖాస్తులను ఆహ్వానిస్తున్న గీతం

**పటాన్‌చెరు, మే 7 ప్రభాతవార్త :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ హ్యూమా నిటీస్ అండ్ సోషల్ సైన్సెస్(జిఎస్‌హెచ్ఎస్) 202627 విద్యా సంవత్సరానికిగాను మానవీయ, సాంఘిక యుజి, పిజి, పిహెచ్‌డి కోర్సులలో ప్రవేశాలకోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ విషయాన్ని ఆస్కూల్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్‌థరు గురువారం వెల్లడించారు. జాతీయ లేదా రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటు అయ్యే స్కోర్ల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని, అలాగే గీతం ప్రవేశ పరీక్ష (గాట్2026)ద్వారా అర్హత సాధించవచ్చని ఆయన తెలియజేశారు. మూడోదశ ప్రవేశపరీక్ష ఈనెల 17న జరుగుతుందని, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను మే 14వ తేదీలోగా అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్లో సమర్పించవచ్చన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 14వ తేదీలోగా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకుని, మే 17న జరిగే ప్రవేశ పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. ఇతరత్రా సమా చారం కోసం గీతంను సందర్శించాలని, లేదా 888 4984 000ను సంప్రతించాలని సూచించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహకారం

**కొల్చారం, మే 7 ప్రభాతవార్త :** పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన సదాల సహదేవ్ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని సర్పంచ్ పాతూరి దయాకర్‌గౌడ్ పరామర్శించారు. అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. ప్రజలు సర్పంచ్ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పిఎసిఎస్ చైర్మన్ నాగులి మనోహర్‌కు సన్మానం

**కొల్చారం మే 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం(పిఎసిఎస్) చైర్మన్‌గా నాగురి మనోహర్‌ను ప్రభుత్వం తిరిగి కొనసాగించిన సందర్భంగా మిత్రబృందం తరఫున జూలకంటి సంగమేశ్వర్ సన్మానం నిర్వహించారు. సందర్భంగా పలువురు రైతులు, మిత్రులు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంజీవరావు, సిద్ధి రాములు, చెన్నయ్య, రాజిరెడ్డి, అశోక గౌడ్, నజీర్, పోచయ్య, రాములు, రాయగిరి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న జూలకంటి సంగమేశ్వర్ తదితరులు

# ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ మార్కెట్ యార్డు ఎదుట బిజెపి నాయకుల ధర్నా



మార్కెట్ యార్డు ముందు ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

**గజ్వేల్ టౌన్, మే 7 (ప్రభాతవార్త):**

పొద్దుతిరుగుడు, ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొచ్చి నెలలు గడుస్తున్నా అధికారులు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని కిసాన్ మోర్చా సిద్దిపేటజిల్లా కార్యదర్శి మర్కంటి ఏగొండ, 4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. గురువారం గజ్వేల్ మార్కెట్ యార్డువద్ద బైఠాయించి ధర్నానిర్వహించి మార్కెట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పరిసర ప్రాంతాల్లోని రైతులు పండించిన పొద్దుతిరుగుడు, వరి ధాన్యాలను మార్కెట్‌కు తీసుకువచ్చి నెలలు గడుస్తున్నా కొనుగోలు చేయకపోవడంతో గొంజలు మొలకలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు వరి ధాన్యాన్ని పండిస్తే కనీస మద్దతు ధర ఇవ్వలేమని ప్రభుత్వం, అధికారులు చెబితే వారి మాటలను నమ్మి రైతులు పొద్దుతిరుగుడు పంటలను పండిస్తే ఆ పంటలను కొనలేక కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు రైతులను ఏడిపిస్తున్నారని చెప్పారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుబంధు, రైతుభరోసా రైతులకు ఇవ్వకున్నా అప్పులు తీసుకువచ్చి పంటలను పండిస్తున్నారని దేవుని దయతో పంటలు బాగా వచ్చినా ప్రభుత్వం కొనుగోలు చేస్తలేదని, పండించిన పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియని దీనస్థితిలో రైతు ఉన్నాడని అన్నారు. రైతుగోస తగిలి ఖచ్చితంగా ప్రభుత్వం పతనం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నత్తి శివ కుమార్, వెంకట్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్, రాజశేఖర్‌రెడ్డి, కరుణాకర్, పవన్ కుమార్, తలారి రాజు, జోడు ప్రకాష్, నరేష్ బాబు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**అక్కన్నపేట, మే 7, ప్రభాతవార్త :** మండలంలోని మల్చేరుతండా గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ కూలీలకు, ఐకేపీ సెంటర్‌లో పనిచేస్తున్న హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కూలీలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో మజ్జిగ పంపిణీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలు, ఐకేపీ సెంటర్ హమాలీలు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పాములపర్తిలో పశువైద్య శిబిరం

**మర్కుక్, మే 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. ఉద యం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతుందని, ఈ శిబిరంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సలు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. పాడి రైతులు ఈ శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

## గూడెం గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీకాంత్

**బెజ్జంకి, మే 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూడెం గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాలాల పర్శరాములు, వార్డు సభ్యులు బోనాల రమేష్, మంకాల సుగుణ, బోనాల లక్ష్మీ, నూనె రవి, నారెడ్డి శ్రీనాథ్, గూడెల్లి స్వప్న, పంచాయతీ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

## పేదలకు అండగా జిఎంఆర్ ఫౌండేషన్

**మనూర్, మే 7 ప్రభాతవార్త:** షార్ట్‌సర్క్యూట్‌తో ఇటీవల ఇల్లు కాలిపోయి దీనావస్థలో ఉన్న మండలపరిధిలోని రానాపూర్ గ్రామానికి చెందిన దుమ్మ గుండయ్య కుటుంబానికి జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు గురువారం నిత్యావసర సరుకులు అందచేశారు. దుమ్మ గుండయ్య కుటుంబం ఆర్థిక అవస్థల్లో కూరుకుపోతున్నట్లు తెలుసుకున్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గుల్లపు మచ్చేందర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు నిత్యావసర సరుకులు పంపిణీచేసేలా చర్యలు తీసుకు న్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు సంజీవులు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెంకటరావుపటేల్, యువనాయకులు పవన్‌కుమార్, హనుమారెడ్డి, గోపాల్, డి.సంగారెడ్డి, గోపాల్ రెడ్డి, పండరీరెడ్డి పాల్గొన్నారు.

## రైతు ముంగిట్‌లో శాస్త్రవేత్తలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**సిద్దిపేట అర్బన్, మే 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయ పరిశోధన స్థానం తొర్నాల, జిల్లా వ్యవసాయశాఖ సహకారంతో రానున్న వానాకాలం సాగుకై రైతులను సమాయత్తం చేయడం కోసం, మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సరిత యూరియా వినియోగం, రసాయనాల అవసరాన్ని నేల సంరక్షణ,పచ్చిరొట్ట ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. డాక్టర్ డి.శ్వేత రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనాథ్ మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాలు సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉప సర్పంచ్ కిష్టయ్య, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## దాడులు, బెదిరింపులతో బిఆర్ఎస్‌ను అడ్డుకోలేరు

### మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బత్తిని తిరుపతిగౌడ్

**కోహెడ/బెజ్జంకి, మే 7, ప్రభాతవార్త :** దాడులు, బెదిరింపులతో బిఆర్ఎస్‌ను అడ్డుకోలేరని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బత్తిని తిరుపతిగౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కరీంనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై బిజెపి శ్రేణులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో శాంతిభద్రలు పూర్తిగా అదుపుతప్పాయని ప్రజాస్వామ్యంపై బిజెపి బహిరంగ దాడులు ప్రారంభించిందని మండిపడ్డారు. పట్టపగలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి అంటే ఇది సాధారణ ఘటన కాదన్నారు. ఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్నవారితోపాటు వెనుకుండి ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే దాడులపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు.

**రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్న బిజెపి : మహిపాల్‌రెడ్డి**

బిజెపి రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తుందని బిఆర్ఎస్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. బెదిరింపులతో బిఆర్ఎస్‌ను అడ్డుకోలేరన్నారు.కరీంనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప కార్యాలయంపై బిజెపిశ్రేణులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. బిజెపి గూండాగిరిని ప్రజలు తిప్పికొట్టే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

**దాడిని ఖండించిన ఎంఎంసి మాజీ డైరెక్టర్...**

కాగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎలా శేఖర్‌బాబు తెలిపారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లు పంపిణీ

**సదాశివపేట మే 7 ప్రభాతవార్త :** సంగారెడ్డిలో గురువారం నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సేవలను మరింత ఆధునికీకరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా కంబాలపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్లు పెద్ద గొల్ల లక్ష్మి ్మ, తలారి లక్ష్మి ్మలకు సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. టీజీఐపీసీ చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి చేతుల మీదుగా సెల్‌ఫోన్లు అందజేయడం జరిగింది. ప్రభు త్వం అందించిన ఈ సౌకర్యంతో అంగన్‌వాడీ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించగలమని టీచర్లు తెలిపారు.



సెల్‌ఫోన్ అందుకున్న అంగన్‌వాడీ టీచర్లు

## ఖాన్‌జమాల్‌పూర్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**మొగుడంపల్లి, మే 7, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఖాన్‌జమాల్‌పూర్‌లోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ కె.భానూరేఖ, డాక్టర్ వి.ప్రసాద్‌లు మాట్లాడుతూ ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. పంటలకు సోకే తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాస్త్రీయ సూచనలుచేశారు. పంటలమార్పిడి విధిగా చేయాలన్నారు. యూరియా వినియోగం తగ్గించాలని, భూసారపరీక్షల ఆధారంగా ఎరువులువాడితే సాగుఖర్చులు తగ్గుతాయని, దిగుబడులు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎఈఓ, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## దత్తపీఠం ఆశ్రమ వార్షికోత్సవాలు

**న్యాల్‌కల్, మే 7, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని న్యామతాబాద్ గ్రామ శివారులోని శ్రీ విశ్వానందగిరి మహారాజ్ ఆశ్రమం (దత్తపీఠం) 23వ వార్షికోత్సవ ఉత్సవాలు ఈ నెల 10వతారీఖునుంచి ప్రారంభంకానున్నాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలో ఈ నెల 5వ తేదీ నుంచి ఆయా గ్రామాల భజన మండలి సభ్యులతో భజనకార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 12న పునఃపూజ కార్యక్రమం, విశాలాక్షి సమేత కాశీవిశ్వనాథుడి కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి 1008 వైరాగ్య శిఖామణి అవదూత గిరి మహారాజ్ (అప్పగారు), మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌ల ఆశీస్సులతో కొనసాగే వార్షికోత్సవాలకు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలోని ఆయా ఆశ్రమ పీఠాధిపతులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## సౌర విద్యుత్‌తో అదనపు ఆదాయం

-విద్యుత్ ఎఈ సతీష్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న విద్యుత్ ఎఈ సతీష్‌కుమార్

**మొగుడంపల్లి, మే 7, ప్రభాతవార్త:**
ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రమైన మొగుడంపల్లిలోని రైతువేదికలో రైతువారోత్సవాలను పురస్కరించుకుని సౌర విద్యుత్ ప్లాంట్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యుత్ ఏఈ సతీష్ కుమార్ మాట్లాడుతూ సౌర విద్యుత్‌ప్లాంట్‌ల ఏర్పాటుతో స్వీయవినియోగంతోపాటు అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇళ్లలో సౌర విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే పిఎం సూర్యఘర్ పథకంలో 80శాతం వ్యవసాయ భూముల్లో పిఎం కుసుమ్ పథకంలో 7.5కిలోవాట్ల యూనిట్‌కు 60శాతం రాయితీ లభిస్తుందన్నారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ రాజు, ఎఈఓ కన్నీస్‌బేగం, అనిల్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ పాలకవర్గాల బాధ్యతల స్వీకరణ

-రంగంపేట సొసైటీ ఛైర్మన్‌గా అరిగే రమేష్‌కుమార్ బాధ్యతలు



సొసైటీ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కొల్చారం, మే 7, ప్రభాతవార్త:**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) గత పాలకవర్గాలకు తిరిగి బాధ్యతలు అప్పగించాలని హైకోర్టు తీర్పు వెలువడటంతో, ప్రభుత్వం గత పాలకవర్గాలను కొనసాగించాలని తీసుకున్న నిర్ణయం మేరకు కొల్చారం మండలవ్యాప్తంగా అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో మాజీ ఛైర్మన్లు, డైరెక్టర్లు తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా అరిగే రమేష్‌కుమార్, వైస్‌ఛైర్మన్‌గా మోత్కు మల్లేశం, పాలకవర్గ డైరెక్టర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. సంఘం సిఈఓ నవీన్, హైకోర్టు జారీచేసిన ఉత్తర్వుల ప్రతులను పాలకవర్గ సభ్యులకు అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గాన్ని సంఘం పరిధిలోని సర్పంచులు, నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రవితేజరెడ్డి, సర్పంచులు దొడ్ల ఆంజనేయులు, విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు గోపిగారి దుర్గేష్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, జనార్ధన్, సంగమేశ్వర్, రమేష్, సాయిలు, జీవయ్య, మాజీ వైస్ ఎంపిపి ఆల్లు మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, సంగయ్యపేట సొసైటీ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, పుర్రె ప్రభాకర్, గంగయ్య, సుభాష్, రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

-రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సిఈఓ



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల సంఘం అడిషనల్ సిఈవో

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 7, ప్రభాతవార్త:**
భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అప్‌కమింగ్ స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా, వేగవంతంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సిఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఈఆర్ఓ రాజేందర్, 7మంది ఎఈఆర్ఓలు, బిఎల్‌వో సూపర్వైజర్లు, బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఈఆర్వో, ఎఈఆర్వోలు, బిఎల్‌వో సూపర్వైజర్లు, బిఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మున్సిపల్ కార్మికుల సమ్మె



స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకుంటున్న మున్సిపల్ కార్మికులు

**జహీరాబాద్, మే 7, ప్రభాతవార్త:**
మున్సిపల్ కార్మికులకు రావాల్సిన పిఎఫ్, ఈఎస్ఐ నిధులను వారి ఖాతాల్లో జమచేయడంతో గత నాలుగురోజులుగా కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె ముగిసింది. సిఐటియు ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టిన మున్సిపల్ కార్మికులు తమ డిమాండ్ల సాధనలో విజయాన్ని సాధించారు. ఈమేరకు మున్సిపల్ అధికారులు కార్మికులకు రావాల్సిన రూ.1.33 కోట్ల పిఎఫ్, ఈఎస్ఐ బకాయిలను వారి ఖాతాల్లో జమచేశారు. పిఎఫ్, ఈఎస్ఐ నిధులు జమచేసిన మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు, అధికారులకు సిఐటియు నాయకులు, కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. డిమాండ్లు నెరవేరడంతో కార్మికులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్‌తో కలిసి స్వీట్లుపంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం విధుల్లో తిరిగి చేరారు.

## ముదిమాణిక్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



ముదిమాణిక్యంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**పుల్‌కల్, మే 7, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ శేఖర్, డాక్టర్ ఉత్తేజ్‌లు మాట్లాడుతూ పంటల్లో యూరియా, ఎరువులు, పురుగుమందులను పరిమిత పరిమాణంలో ఉపయోగించాలని, ఫలితంగా సాగుఖర్చులు తగ్గుతాయని, మట్టికి ఆరోగ్యం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా పచ్చి ఎరువు, పంటల విత్తనాల లభ్యత, ట్రాన్స్‌ప్లాంటింగ్ యంత్రాలకు సంబంధించి రైతులు లేవనెత్తిన పలు సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు.

## చెరువుల రక్షణకు చర్యలు



గజగట్లపల్లిలో నాలాను పరిశీలిస్తున్న డిఎల్పీఓ, అధికారులు

**చిన్నశంకరంపేట, మే 7, ప్రభాతవార్త:**
చెరువుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిఎల్పీఓ సురేష్ బాబు తెలిపారు. గురువారం మండలపరిధిలోని గజగట్లపల్లిలోని పటేల్ కుంటను ఆయన పరిశీలించారు. వర్షాలు కురిసిన ప్రతిసారి కుంటలోని నీరు ఇళ్లలోకి వస్తున్నాయని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా డిఎల్పీఓ మాట్లాడుతూ చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎవరైనా చెరువులు, కుంటలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపివో వినోద్, పిఆర్ ఎఈఈ జీషాన్, ఇరిగేషన్ ఎఈ వాసుదేవ్, సర్పంచి నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

-రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి
-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 7, ప్రభాతవార్త:**
జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే ట్రక్‌షీట్లు జెనరేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మిల్లర్లు కొనుగోలుచేసిన మొత్తం ధాన్యాన్ని కచ్చితంగా దింపుకోవాలని, ధాన్యం స్వీకరించిన అనంతరం మిల్లర్ల నుండి అక్నాలెడ్జ్‌మెంట్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడినన్ని తేమశాతం కొలిచే యంత్రాలు, గన్నిబ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు నిర్ణీత గడువులోగా చెల్లింపులుజరిగేలా చర్యలుతీసుకోవాలని, కొనుగోళ్లలో ఎలాంటిజాప్యానికి తావివ్వకూడదని స్పష్టంచేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంగీత, జిల్లా పౌరసరఫరాల అధికారి, డిఎం సివిల్‌సప్లై, డిఆర్‌డిఓ, మార్క్ఫెడ్, జిల్లా సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన నీలం మధు

**కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నీలం మధు...**

**పటాన్‌చెరు, మే 7, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, ఓటర్ల జాబితాలోని అక్రమాలను తక్షణమే ప్రక్షాళన చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి నీలం మధుముదిరాజ్ విజ్ఞప్తిచేశారు. సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌ను గురువారం సంగారెడ్డిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న ఎన్నికల సంబంధిత సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి, సుదీర్ఘంగా చర్చించారు. పటాన్‌చెరులో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటమే లక్ష్యంగా, కేంద్ర ఎన్నికలసంఘం సూచించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో అత్యంత పకడ్బందీగా అమలుచేయాలని నీలం మధు కోరారు. అక్రమ ఓట్లను గుర్తించి తక్షణమే తొలగించాలని, అర్హులైన స్థానిక ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా రూపకల్పనలో కీలకపాత్ర పోషించే బిఎల్ఓల తీరుపై ప్రత్యేక దృష్టిసారించి, బిఎల్ఓలు కేవలం కార్యాలయాల్లో కూర్చుని జాబితా తయారుచేయకుండా, ప్రతి ఇంటికీ వెళ్లి సమగ్ర క్షేత్రస్థాయి సర్వే నిర్వహించేలా కఠిన ఆదేశాలు జారీచేయాలని కలెక్టర్‌ను కోరారు.

## గుమ్మడిదలలో రైతు వారోత్సవాలు నిర్వహణ



రైతులతో మాట్లాడుతున్న ఆత్మ కమిటీ ఛైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి

**గుమ్మడిదల, మే 7, ప్రభాతవార్త:**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో భాగంగా ఈరోజు కానుకుంట రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ క్షేత్రాల్లో సౌర విద్యుత్ వినియోగం, దాని ప్రయోజనాల గురించి ఎలక్ట్రికల్ ఎఈ రవీందర్ రైతులకు వివరించారు. అలాగే వ్యవసాయ పరికరాల వినియోగం, ప్రభుత్వ సబ్సిడీలపై వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, కానుకుంట రాంరెడ్డిబావి సర్పంచులు పెంటారెడ్డి, మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, ఎఈఓ అస్మితతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాల్లో అకాడమీ చిన్నారుల నృత్యప్రదర్శన



బహుమతులు అందుకుంటున్న డాన్స్ అకాడమీ చిన్నారులు

**రామచంద్రాపురం, మే 7, ప్రభాతవార్త:**
పుణ్యక్షేత్రాలైన అయోధ్య, కాశీ పుణ్యక్షేత్రాల్లో తిరుపతి శ్రీసాయి నటరాజ ఆర్ట్స్ అకాడమీ, వైగాజ్ ఆర్టిస్ట్ ఫ్యాక్టరీల ఆధ్వర్యంలో ఈ నెల 5,6వ తారీఖులలో నిర్వహించిన కూచిపూడి నృత్యకళాప్రదర్శనలో రామచంద్రాపురంలోని దేవిశ్రీ చైతన్య లహరి కూచిపూడి డాన్స్ అకాడమీ చిన్నారులు మన సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడేవిధంగా చేసిన ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలకు మంత్రముగ్ధులైన ఆహుతుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. డాన్స్ అకాడమీ గురువు మంజుల పద్మజ ఆధ్వర్యంలో 10మంది చిన్నారులు ప్రదర్శనలు ప్రదర్శించి ప్రశంసలు అందుకోవడం పట్ల అకాడమీ బాధ్యులు ఆనందం వ్యక్తంచేస్తూ చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యుత్‌శాఖ పనులపై రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎలక్ట్రిసిటీ ఎఈ రాకేష్

**చిలిపిచెడ్, మే 7, ప్రభాతవార్త:**
రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజులు కార్యక్రమంలో భాగంగా రైతులకు విద్యుత్‌శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను వివరించడం జరిగింది. అదేవిధంగా కేంద్రప్రభుత్వ పథకాలైన పిఎం కుసుమ్, పిఎం సూర్యఘర్ పథకాలను రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయంలో సాంకేతిక, ఆధునిక వ్యవసాయ పనిముట్లు వాడకం, వాటి సబ్సిడీ వివరాలు, డ్రోన్స్ ఉపయోగం వలన రైతులకు సమకూరే లాభాలు ఈ సమావేశంలో వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ఎలక్ట్రిసిటీ ఎఈ రాకేష్, ఎవో రాజశేఖర్‌గౌడ్, ఎఈఓ కృష్ణవేణి, రైతులు విశ్వంబరుస్వామి, గోపాల్‌రావు, సర్పంచులు సుధీర్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**గుమ్మడిదల, మే 7, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల, మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామాలు, వార్డులకు చెందిన 26మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన రూ.26 లక్షల విలువైన చెక్కులను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి గురువారం పంపిణీచేశారు. గుమ్మడిదల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆడపిల్లపెళ్లి కుటుంబాలకు భారంగా మారకూడదనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకాలు కీలకంగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమపథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కుమార్‌గౌడ్, వైస్ ఛైర్మన్ సంధ్యాగోవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ పరమేశం, ఎంపిడివో ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## బోరును ప్రారంభించిన సర్పంచ్



బోరువెల్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజు

**మొగుడంపల్లి, మే 7, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మొగుడంపల్లిలోని 1వ వార్డులో ఏర్పాటు చేసిన బోర్ వెల్‌ను గురువారం గ్రామ సర్పంచ్ రాజు ప్రారంభించారు. 1వ వార్డులో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు వార్డు ప్రజల వినతి మేరకు వార్డులో బోర్‌వెల్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించామని సర్పంచ్ రాజు వివరించారు. గ్రామస్థులు తాగునీటి సమస్యను ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్నామని సర్పంచ్ రాజు వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి ప్రధాని శంకుస్థాపన



జహీరాబాద్ నిమ్జ్‌లో ఏర్పాటుకానున్న ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ

**జహీరాబాద్, మే 7, ప్రభాతవార్త:**
జహీరాబాద్ సమీపంలో అభివృద్ధి చెందుతున్న నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్)లో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి ఈ నెల 10వ తేదీన ప్రధానమంత్రి హైదరాబాద్ నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నారు. నిమ్జ్ పరిధిలో మొత్తం 12,300 ఎకరాల్లో పరిశ్రమల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. ఇప్పటివరకు 5 వేల ఎకరాలకు పైగా భూమిని రైతుల నుంచి సేకరించి నష్టపరిహారం చెల్లించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని తొలి దశలో 3,245 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.2,369 కోట్లు కేటాయించాయి. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.596 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.620 కోట్లు కాగా, మిగిలిన నిధులను ఎస్పీవీ రుణాల ద్వారా సమీకరించనున్నారు. స్మార్ట్ సిటీ ఏర్పాటు ద్వారా రూ.15,600 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి ప్రాజెక్టును పూర్తిచేసి సుమారు 1.74 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్‌కు సమీపంలో, జాతీయరహదారి 64కు అనుసంధానంగా నాల్కల్, జహీరాబాద్ మండలాల పరిధిలోని 17 గ్రామాల్లో ఈ నిమ్జ్ స్మార్ట్ సిటీ అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే రహదారులు సహా పలు మౌలిక సదుపాయాల పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందనుందని అధికారులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

## సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు సబ్సిడీ



ప్రభుత్వపథకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, మే 7, ప్రభాతవార్త:**
ఇంటికి, వ్యవసాయబావుల వద్ద సరిపడా విద్యుత్‌ను వినియోగించుకోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి అదనపు ఆదాయాన్ని పొందే అవకాశం ఉన్న పిఎం సూర్యఘర్ యోజన, పిఎం కుసుమ్ యోజనను గృహ వినియోగదారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ అర్బన్ ఎఈ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలలో భాగంగా గురువారం మందపల్లిలో పిఎం సూర్య ఘర్ యోజన, పిఎం కుసుమ్ యోజనపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పొదుపు, సౌరశక్తి వినియోగం, రైతులకు అదనపు ఆదాయం కల్పించేడమే పథకాల ఉద్దేశ్యమన్నారు. పిఎం సూర్యఘర్ యోజనలో భాగంగా ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందన్నారు. పిఎం కుసుమ్ యోజనలో భాగంగా రైతులకు సబ్సిడీపై సౌరశక్తి ఆధారిత వ్యవసాయ మోటార్లు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ శ్రీలత, ఇన్‌చార్జి సర్పంచ్ కిష్టయ్య, ఎఓ శ్రీనాథ్, ఎఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ఆశీర్వాదంతో ప్రజలంతా బాగుండాలి

-గణ్యాతాండలో విగ్రహప్రతిష్ఠలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



విగ్రహప్రతిష్ఠలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**చిలిపిచెడ్, మే 7, ప్రభాతవార్త:**
ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుని భక్తి మార్గం వైపు నడవాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం చిలిపిచెడ్ మండలంలోని గణ్యాతాండ గ్రామ పంచాయతీలో మూడు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుని భక్తిమార్గం వైపు నడవాలన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవాలైన సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవార్లను ప్రతి ఒక్కరూ పూజించాలన్నారు. ఈ మహోత్సవానికి రావడం తన అదృష్టమని తండాను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. తండాలో ముఖ్య సమస్య భూములు ఉన్న కూడా పట్టా పాసు పుస్తకాలు లేకపోవడం బాధాకరం అని, పాసుబుక్కుల విషయం రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, ఆ సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానని, అన్నిరకాలుగా తండా అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్, గణ్యాతండా సర్పంచ్ నీలా పాండు, బిఆర్ఎస్ నాయకులు ధర్మారెడ్డి, రాజిరెడ్డి, విట్టల్, శంకర్, యాదగిరి, బలవంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.